## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతి ధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినవి. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు - " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులును కుదిపివేస్తాయి. సంపూర్ణ విశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించే కళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక-ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే  రాస్తూ వచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభమువద్దు, నష్టమువద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తివ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.

*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (01334)2460866, 2461955, 2460309*
*Phones: (01334) 2460866 E-mail : shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 15

# చదువే(శిక్ష) కాదు- విద్య కూడా


హిందీ మూలరచన :

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట

**పండిత శ్రీరామశర్మఆచార్య**

అనువాదము :

**డి.వి.ఆర్. మూర్తి,** చీరాల.



ప్రకాశకులు

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,

హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


| | | |
|---|---|---|
| **1.** | **పరివర్తన పిలుపు** | **1** |
| **2.** | **నిర్మాణ విద్యా బోధకులు కావాలి** | **6** |
| **3.** | **యుగచేతనా ప్రచార విస్తరణ** | **11** |
| **4.** | **నవనిర్మాణమునకు సాటిలేని ఆధ్యాత్మిక సాధన** | **16** |
| **5.** | **వాణి ద్వారా యుగచేతనా ప్రచార విస్తరణ** | **21** |
| **6.** | **జన మానసాన్ని రంజింపజేస్తూ లోక కళ్యాణ కార్యక్రమాలు** | **26** |
| **7.** | **తీర్థయాత్రల ఆదర్శం** | **31** |
| **8.** | **రాబోయే పది సంవత్సరాల మహత్యం** | **36** |


## చదువే (శిక్ష) కాదు - విద్య కూడా

### క్రాంతి ధర్మ సాహిత్యం-యుగసాహిత్యం-21వ శతాబ్ద సాహిత్యం

క్రాంతి ధర్మ సాహిత్యం- యుగసాహిత్యం పేరుతో ప్రఖ్యాతి గాంచిన ఈ పుస్తకమాలను యుగద్రష్ట- యుగ సృష్టికర్త, ప్రజ్ఞా పురుషులు పండిత శ్రీరామశర్మ ఆచార్య గారు 1989, 90 లలో మహా ప్రయాణానికి ఒక సంవత్సరం ముందు కాలంలో ఒకే ప్రవాహంలో రచించారు. దాదాపు ఇరవై చిన్న చిన్న పుస్తకాల రూపంలోని ఈ సాహిత్యం గురించి మన ఆరాధ్యులు పరమ పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ గారు ఇలా చెప్పారు- " నా ఆలోచనలు విప్లవ బీజాలు. ఇవి ప్రపంచంలో ఏ మాత్రం వ్యాపించినా రాబోయే రోజులలో కోలాహలాన్ని సృష్టిస్తాయి. ప్రపంచ పటాన్నే మార్చివేస్తాయి. ఇప్పటివరకు నా సాహిత్య సారం ఇది. నా జీవన విలువ అంతా ఇందులో ఉంది. .......జీవనాన్ని, చింతనను మార్చివేసే సూత్రాలు వీటిలో ఉన్నాయి........నా వారసులకు వీలునామా....ఇప్పటివరకు రచించిన సాహిత్యాన్ని చదివినా, చదవకపోయినా వీటిని ఖచ్చితంగా చదివి తీరాలి. ఈ సాహిత్యాన్ని అర్థం చేసుకోకుండా ఈ భగవంతుని మిషన్ గురించి నీవూ తెలుసుకోలేవు. ఇతరులకూ తెలియజెప్పలేవు.........ప్రతి కార్యకర్తా నియమిత రూపంలో వీటిని చదివి, జీవితంలో ఉదయింపజేసుకోవాలి. ఇది యుగనిర్మాణానికి అత్యంత అవసరం. అపుడే తరువాతి చరణాలలోకి ప్రవేశింపగలుగుతారు. ఇది ఈ యుగానికి గీత.

ఒకసారి చదివి అర్థంకాకపోతే వందసార్లు చదవండి. వందమంది చేత చదివించండి. మరో వందమంది చేత చదివించమని వారికీ చెప్పండి. మేము వ్రాసినది ప్రభావం చూపకపోవడం అనేది ఉండదు. అర్జునుని మోహాన్ని గీత భంగపరచింది. అలాగే మీ మోహం ఈ యుగ గీతలో భంగమవుతుంది. .....నేను రచించిన సాహిత్యం బరువు ఈ శరీర బరువు కంటే ఎక్కువ. తరాజులో మొత్తం సాహిత్యాన్ని ఒకవైపు, ఈ ఇరవై పుస్తకాలను మరోవైపు ఉంచితే ఇవే ఎక్కువ బరువు తూగుతాయి. మహాకాలుడు స్వయంగా నా వేళ్ళు పట్టుకొని ఈ సాహిత్యాన్ని వ్రాయించాడు. వీటిని ముద్రణ ఖర్చులకే ప్రచారం చేయడానికి అందరికీ హక్కు ఉంది. ఎటువంటి కాపీరైట్ లేదు. నా జ్ఞాన శరీరాన్ని నా క్రాంతి ధర్మ సాహిత్య రూపంలో జనం వద్దకు చేరవేసే ప్రయత్నం చేయండి........


యుగశక్తి గాయత్రి

వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక

సం॥ చందా : రూ. 90/-లు 3 సం॥లకు : రూ 250/-లు

10సం॥లకు : రూ. 750/-లు ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com




## 1. పరివర్తన పిలుపు, వేడికోలు

ఒక భాష మాట్లాడే ప్రాంతానికి చెందిన వ్యక్తి మరో భాష మాట్లాడే ప్రాంతానికి వెళ్ళి నివసించాలనుకుంటే ముందుగా ఆ కొత్త ప్రాంత భాషని నేర్చుకోవాలి. అక్కడి నడవడిక, జీవనశైలి, చింతన, సంస్కృతి మొదలైనవి తెలుసుకొని ఉండాలి. అలా చేయకపోతే అడుగడుగునా చెవిటివాడుగా, మూగవాడిగా, పరాయివ్యక్తిగా హైరానా పడవలసి వస్తుంది. క్రైస్తవ ప్రచారకులు ఐరోపా దేశాలనుండి వస్తుంటారు. తమ ఉద్దేశ్యాన్ని పూర్తి చేయడానికి ఆసియా-ఆఫ్రికా లాంటి మహాద్వీపాలకు వెళ్ళి నివసిస్తారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలను తమ కార్యరంగాలుగా ఎన్నుకుంటారు. దానికి ముందు వారు అక్కడి భాష, సంస్కృతి, సమస్యలు మొదలైన వాటిని తెలుసుకోవాలి. దానితో పాటు అక్కడి ప్రజలతో ఎలా కలిసిపోవాలో కూడా తెలుసుండాలి. ఈ ప్రక్రియను పూర్తి చేయకుండా ఏ ప్రచారకుని అక్కడికి పంపినా, వారు ఆ అపరిచిత స్థితిలో ఎటువంటి విజయాన్నీ సాధించలేరు.

**ఇరవై ఒకటవ శతాబ్దం ఒకరకంగా అలాంటి పరిస్థితుల కాలమే. అందులో ప్రవేశిస్తూనే పాత అలవాట్లను మరచిపోయి, నూతన పద్ధతిలో నూతన జ్ఞానాన్ని ఆర్జించి వ్యావహారికంగా ఆచరించాలి. లేకపోతే బండి ఒక్క అడుగు కూడా ముందుకు కదలదు.**

యుగపరివర్తనలో మనుషుల ఆకృతి అయితే ఇలాగే ఉంటుంది. కాని వారి ప్రకృతి మారిపోతుంది. ప్రకృతి అంటే- నమ్మకాలు,

భావనలు, ఆలోచనలు, కోరికలు మరియు గతివిధుల సముచ్చయం. ప్రపంచాన్ని నడిపే ప్రవాహాన్ని కూడా ప్రకృతి అంటారు. కాని ఇక్కడ ప్రకృతి అంటే–గుణ, కర్మ, స్వభావాలకు సంబంధించినది. పరివర్తన వీటిలోనే రావాలి. ఉజ్వల భవిష్య భవితవ్యం అంతా ఈ కేంద్ర బిందువుల మీదే ఆధారపడి ఉంది. ఇందువలననే భావి పరివర్తన గురించి చర్చించే వారందరూ ఇదే చెబుతారు– "రాబోయే రోజులలో సాధారణ ప్రజల సంగతి అటుంచితే, ఆలోచనాపరుల స్వభావం ఎంతగా మారిపోతుందంటే, దానిని ఆమూలాగ్ర పరివర్తనగా మనం చూడవచ్చు."

దూరదృష్టిలేమి అనే వ్యాధి మనిషిని పట్టిపీడిస్తున్నది. అదే ఈనాటి ఆపదలకు ముఖ్య కారణం. తాత్కాలిక రసాస్వాదనే సర్వస్వం అనుకుంటున్నాడు. ఏది ఆలోచించినా, ఏది చేసినా అంతా తనవరకే పరిమితం చేసుకుంటున్నాడు. తనకేమయినా లాభం కలుగుతుంది అనిపిస్తేనే ఇతరులకు సహకరిస్తున్నాడు. ప్రపంచంలో మిగిలిన ప్రాణులను, పదార్ధాలను పీల్చి పిప్పి చేయాలి. అది సాధ్యం కాకపోతే ఉపేక్షిస్తారు. ఇతరుల పట్ల కూడా తనకు ఎంతో కొంత కర్తవ్యం, బాధ్యత ఉంటాయని, వాటిని తెలుసుకొని క్రియారూపంలో పెట్టే అభిరుచి ఒకరకంగా అంతరించిపోయినట్లే కనిపిస్తోంది. ప్రణాళికలు, ప్రయత్నాలన్నీ కేవలం స్వార్ధం కోసమే జరుగుతున్నాయి. పరమార్ధం అయితే కేవలం మనోవినోదము లాంటి చర్చనీయాంశంగానే మిగిలిపోయింది. మహా అయితే ఆత్మ విజ్ఞాపన కోసం, ఉదార స్వభావిననీ దండోరా వేయించుకొని తన మాలిన్యం మీద కొద్దిపాటి



మెరుగులు పూత పూసుకుంటున్నాడు.

ఈనాటి నమ్మకం ఇదే. ఆలోచనలు ఈ విధంగానే సాగుతున్నాయి. చేయవలసిన దానిగురించి ఊహల మేడలు అల్లుతూ ఉంటాడు. ఫలితంగా మానవీయ గౌరవానికి ఎప్పుడూ ప్రతికూలంగా ఉండేదే జరుగుతుంది. ఆత్మలో స్వార్ధం కేంద్రీకృతమైన వ్యక్తి క్రమంగా ఎంత నిర్దయుడుగా, పిసినిగొట్టుగా, తయారవుతాడంటే తనకు లభించిన దానిలో ఆవగింజంత కూడా మంచి కార్యాలకోసం వినియోగించడానికి మనసొప్పదు. ఎంత క్రూరుడుగా తయారవుతాడంటే బాధలతో పతనంలోకి జారిపోతున్నవారికి చెయ్యందించాలనే ఉత్సాహం ఇసుమంతైనా ఉండదు. లోకం ముందు సిగ్గుతో తలదించుకోవలసి వస్తుందనే భయంతో అలా ఏదైనా చేయవలసి వచ్చినా, దానికి ప్రతిగా చౌకైన ప్రశంసల కంటే అధిక మొత్తంలో వెనక్కు లాక్కునే ఉద్దేశ్యమే దాని వెనుక దాగి ఉంటుంది. బదులు ఏదయినా లభిస్తుంది అని అనిపించినపుడే సద్వ్యయహారమునకు కానీ సహాయం చేయడానికి కానీ చేయి ముందుకు వస్తుంది. అసంఖ్యాక మోసాలకు, నేరాలకు, అనర్ధాలకు జన్మనిచ్చిన మౌలిక దుష్ప్రవృత్తి ఇదే. ఇది ఇలా పెరుగుతూ, పెరుగుతూ ప్రతి ఒక్కరూ తన నీడను చూసి తానే భయపడేంత స్థితికి చేరుకుంది. లోక హిత దండోరా వేయించుకునేవారి పట్ల ఏదైనా సర్వవినాశకరమైన అనర్ధాన్ని ఉత్పన్నం చేయబోవడం లేదు గదా అన్న సందేహం సహజంగానే కలుగుతుంది.

శ్రేష్ఠమైన వ్యక్తుల నుండే సేవను, సహాయాన్ని ఆశిస్తాము. కానీ వారిపట్ల ఇంకా ఎక్కువ అవిశ్వాసం కలుగుతూ ఉంది. కాలుష్యాన్ని

పెంచి పోషించి గాలిలో విషాన్ని విరజిమ్మే పారిశ్రామికవేత్తలు పేదలకోసం తగిన పరిమాణంలో సౌకర్యాలను, సాధనాలను ఏర్పాటు చేస్తున్నామనని చాటింపు వేయించుకుంటారు. కానీ విషపూరిత వాయువుని పీల్చడం వలన అనేకమంది బలహీనులై, రోగగ్రస్తులై రొప్పుతూ రోదిస్తూ మరణించవలసి వస్తుందనే విషయం తెరవెనుక మరుగున పడిపోతుంది. త్రాగు నీటిలో విషపూరిత రసాయనాలను వదిలి త్రాగేవారి అకాల మృత్యువుకు కారణమయ్యే వారు వీరే. పెద్ద పెద్ద పరిశ్రమల కారణంగా ఎంతో మంది చిన్న, చిన్న శ్రమజీవులు నిరుద్యోగులుగా మారుతున్నారు. వారికి విరుద్ధంగా ఎవరూ నోరుకూడా మెదపలేకపోతున్నారు.

కలిసి ఎదిరించే సాహసం దాదాపు అంతరించిపోయింది కనుక, గూండాగిరి ఎందు వల్ల అంతగా వృద్ధి చెందిందంటే, ధర్మోపదేశం ద్వారా మార్గదర్శనం చేయవలసిన వారు పరావలంబన వాదాన్ని, అదృష్ట వాదాన్ని ప్రతిపాదిస్తున్నారు. శౌర్య-సాహసాలను జాగృతం చేయడంలో వారికి ఏ మాత్రం సంబంధం ఉండదు. ఇతరుల మీద ఆధారపడడం, పై పై ధర్మకృత్యాలను నేర్పే వారి రీతి-నీతి ఇలా నడుస్తూనే ఉంటుంది. ఇంత మాత్రానే వారికి కావలసిన గౌరవంతో పాటు, సౌకర్యాలు-సంపదలు లభిస్తున్నప్పుడు తమకు ఆపదలను, కష్టాలను తెచ్చిపెట్టే వివేకాన్ని ఎందుకు నిద్రలేపాలి? కళలు కాముకత్వ ముసుగుకప్పుకొని తమని తాము జనరంజకంగా మార్చుకునే మార్గాన్ని ఎంచుకున్నాయి. సంపద అంతా సాధారణ ప్రజలను మిరిమిట్లు



గొలిపి ఆకర్షించే ఉత్పత్తుల ఉత్పాదనలో లగ్నమైంది. కానీ చివరికి దానివలన హాని తప్ప మరేమీ ఉండదు. ఉన్నతులు అనుకున్నవారి దృష్టికోణం ఇలా ఉంటే వారిని అనుకరించే సాధారణ ప్రజలు ఇంకెంత అధఃపాతాళానికి జారిపోతారో సహజంగానే ఊహించవచ్చు.

సంక్షిప్తంగా ఇదే ఈనాటి వ్యావహారిక నమూనా. మాదక ద్రవ్యాలు మొదలుకొని అధిక సంతానంవరకు అన్ని అనాచారాలు ఈ పరిధిలోకే వస్తాయి. స్త్రీ ముసుగు ఆచారం, జాతిగత ఉచ్ఛనీచాలు, మృతక భోజనాలు, దుర్వ్యసనాలు మరియు నేరాలు ఈ సంకీర్ణ-స్వార్థాల కుళ్ళిన చెత్తనుండే ఉత్పన్నమయ్యాయి. ఈ కారణంగా ప్రతి ఒక్కరూ దుఃఖితులై సమగ్ర పరివర్తనను ఆహ్వానించవలసి వస్తోంది. అది నిజం కూడా. వ్యథను, వేదనలను పెంచిపోషించే విషఫలాల ఉత్పాదన ఆగిపోవాలంటే ఆ చెట్టును కూకటి వేళ్ళతో సహా పెకిలించివేయాలి.

ఈనాడు దశదిశలా ఏకస్వరంతో ఏదో పెద్ద పరివర్తన రావాలనే కేకలు వినిపిస్తున్నాయి. రాబోయే ఒక శతాబ్దం లోపే మహావినాశ విస్తరణను ఉపసంహరించడం జరుగుతుందని, ఉజ్వల భవిష్య వాతావరణం తయారవుతుందని సృష్టికర్త భరోసా ఇస్తున్నాడు. ఈ పరివర్తన కోసం కొన్ని ఏర్పాట్లు చేయాలి. ఒక భాష తెలిసిన వారిని ఇతర భాషా ప్రాంతాలలో పనిచేయడానికి పంపాలి. కొద్దిపాటి శిక్షణకు నిష్ణాతులైన అధ్యాపకులు అవసరమైతే యుగపరివర్తన కోసం నవయుగాన్ని, నవ వాతావరణాన్ని సృష్టించగలిగే మహాశిల్పులు కావాలి.

## 2. నిర్మాణ విద్యా బోధకులు కావాలి

'నవ నిర్మాణ యోజన' మహాకాలుని ప్రణాళిక, అది పూర్తయ్యే తీరాలి. చరిత్ర నిష్ఠ, భావ-సంవేదనలు గల వ్యక్తిత్వాలే ఆ పరివర్తనకు ఆధారం. అలాంటి వ్యక్తిత్వాలను తయారుచేయడమే విద్య యొక్క కర్తవ్యం. కేవలం చదువు మాత్రమే అందుకు సరిపోదు. చదువు-అక్షరాస్యత మాత్రమే అయితే మనిషిని పూర్తిగా స్వార్ధపరుడిగా కూడా మార్చగలుగుతాయి. అందులో విద్యకూడా కలిసి ఉండడం అనివార్యం. కనుక నవయుగానికి అనుగుణంగా మానసిక స్థితిని, పరిస్థితులను, ఉత్పన్నం చేయడానికి బోధకులు పెద్ద సంఖ్యలో అవసరమవుతారు. వారి చదువు సమాన్యమైనదే కావచ్చు. కాని వారు తమ ఆకర్షణీయ వ్యక్తిత్వము మరియు చరిత్రతో చుట్టుప్రక్కల ప్రాంతాలను తమ లక్షణాలతో నింపగలిగే విద్యాధనులై ఉండాలి.

నావికునికి స్నాతకోత్తర పరీక్ష పాసయినట్లు ప్రమాణ పత్రం ఉండవలసిన అవసరం లేదు. బలమైన మణికట్టూ, విశాలమైన ఛాతీ ధైర్యం ఆధారంగా పొంగుతున్న నది మీద గబగబా పరిగెత్తిస్తూ ఉంటాడు. తనని, తన ప్రక్క వారిని, నావలో కూర్చున్న ప్రయాణీకులను ఈ ఒడ్డు నుండి ఆ ఒడ్డుకు చేరవేయడం అతనికి ఎంతో సమయం పట్టదు. కానీ ధైర్యాన్ని, విజయాన్ని చూసి గర్వం, గౌరవం ఏర్పడతాయి.

పండితులు, బుద్ధిమంతులు మరియు శ్రేష్ఠవ్యక్తులు సర్వత్రా గౌరవాన్ని పొందుతారు. వారి గౌరవాన్ని, ఉపయోగాన్ని ఎవరూ



కాదనడం లేదు. చెప్పదల్చుకున్నది ఒక్కటే. నీతిని, భగవంతుడిని మరచిపోయిన ఈనాటి ప్రజలకు బురదలో లోతుగా కూరుకుపోయిన జంతువులను బయటకు లాగి ఒడ్డుకు చేర్చేంత సాహసం గల ఉద్ధారకులు కావాలి.

నవయుగం పెనుతుఫాన్ తరహాలో దూసుకు వస్తోంది. అందులో సాంప్రదాయాలు, ఆచారాలలో పరివర్తన కూడా ఉంటుంది. అయితే అన్నింటికంటే ముఖ్యమైన మౌళిక పరివర్తన ఒక్కటే-మనిషిని మొండివాడుగా ఉండనివ్వదు. అడవి జంతువులలో అప్పుడప్పుడు దుడుకు స్వభావం గల జంతువు గుంపును వదిలి ఒంటరిగా జీవిస్తూ ఉంటుంది. అది సామూహికత రీతిని-నీతిని మరచిపోతుంది. తిరుగుబాటు మార్గాన్ని అనుసరిస్తుంది. ఎవరిమీదైనా సరే కళ్ళు మూసుకుని యుద్ధాన్ని ప్రకటిస్తుంది. దీనినే 'మొండి' అంటారు.

మొండివారి మీద స్వార్ధ పిశాచం ఎప్పుడూ ఆవరించి ఉంటుంది. వారు అందరికీ ప్రమాదకరంగానే ఉంటారు. సమస్త నేరాలు, అనాచారాలకు జన్మదాత ఈ స్వార్ధమే. ఈనాడు సమాజాన్ని పరిహసిస్తున్న భయంకర దృశ్యాలకు ముఖ్య కారణం-తీవ్రమైన కోరికలు-అపనమ్మకాలు. వీటిని తగ్గించగలిగితే తలమీద ఉన్న కొండంత బరువు దిగిపోయి మానవీయ గౌరవానికి అనుగుణంగా ప్రగతి పథం ప్రశస్తమైనట్లే భావించవచ్చు.

రెండు గుప్పిళ్ళ గింజలు, రెండు గజాల గుడ్డతో ఆనందంగా,

జీవించగలిగే విధంగా మనిషి సృష్టించబడ్డాడు. ఈ కొంచెం సంపాదించడానికి అతనికి రెండు గంటల శ్రమ-సమయం సరిపోవాలి. ఈ సౌకర్యం ఏ ఇతర ప్రాణికీ లభించలేదు. అవి రోజంతా పొట్టనింపుకునే పనిలో పరుగులు తీయవలసి వస్తుంది. రక్షణ విషయంలో కూడా అవి భయభీతులై ఉండవలసి వస్తుంది. కానీ మనిషికి అలాంటి సమస్యలేమీ లేవు. స్వయం పోషణకు కావలసినదానికంటే దాచుకున్నది వందలు వేలరెట్లు ఎక్కువగా ఉంటుంది. దానిని పుణ్య-పరమార్థ కార్యాల కోసం వినియోగించడం ద్వారానే వివేకవంతులు దైవ మానవులుగా ఎదిగారు. తమను తాము పోషించుకుంటూ అనేకమందిని తమ భుజ స్కంధాలపై కూర్చోబెట్టుకుని ఒడ్డు దాటించే కీర్తిని సంపాదించారు.

ఇంత చిన్న విషయం ఎవరి భావ చైతన్యంలోనైనా ప్రవేశించి వారి వ్యవహారశైలిలో ఉదయిస్తే వారికి దేవ మానవులుగా తయారయ్యే అదృష్టం హస్తగతమైందని, అవాంఛనీయ ప్రవాహాన్ని-వాతావరణాన్ని మార్చగలిగే అమేయమైన బలం చేకూరిందని భావించవచ్చు. లేకపోతే కుళ్ళు నుండి ఉత్పన్నమయ్యే కీటకాల ద్వారా సర్వత్రా వ్యాప్తి చెందే మురికి ద్వారా ఆపదలనే ఎదుర్కోవలసి ఉంటుంది.

నవయుగంలో చదువు-అక్షరాస్యత పెరుగుతూనే ఉంటుంది. వ్యక్తులు, సమాజం మరియు ప్రభుత్వం దానికి గుర్తింపు నిచ్చారు. ఇక అది పెరగకుండా ఎలా ఉంటుంది? కొద్ది రోజులలోనే నిరక్షరాస్యత



అనే కళంకము నుంచి సమాజము ముక్తి చెందుతుంది. ప్రశ్న విద్య గురించే. దాని మహత్యాన్ని అవసరాన్ని ఎవరూ గుర్తించడం లేదు. మానవీయ గౌరవాన్ని పొందడానికి ఎవరికీ మనసు రావడం లేదు. ఉన్నత ఆదర్శవాదం, దూరదృష్టి గల వివేకాన్ని సొంతం చేసుకునే సంతోషదాయకమైన ప్రయత్నాలు ఎక్కడా కనబడడం లేదు.

దీనిని యుగనిర్మాతలే పూరించాలి. వీరు శాంతికుంజ్ పరివారం నుండే ఉత్పన్నమై తమ గొప్ప వ్యక్తిత్వంతో, కర్తవ్యంతో వాతావరణం మొత్తంలో నవజీవనాన్ని సంచరింప జేస్తారనని ఆశిస్తున్నాము. ఇలాంటి శ్రేయాధికారులు ఈ దిశగా రెండు అడుగులు అనివార్యంగా ముందుకు వేయాలి. ఒకటి- సొంత అవసరాలను, కోరికలను తగ్గించుకోవాలి. దీనినే సంయమనం అని చెప్పవచ్చు. రెండవది విద్యావిస్తరణకు తపనతో పనిచేయాలి. దీనిని సేవా- సాధన అని చెప్పవచ్చు.

ప్రథమ చరణంలో సగటు నాగరికుని జీవన శైలి పరీక్షలో తన నిజాయితీని నిరూపించుకోవాలి. ఇక్కడ అధిక సంపాదన మీద ఆంక్షలు లేవు. అయితే సొంత ఖర్చులు ఎంతగా తగ్గించుకోవాలంటే దానిని తపస్వి జీవనమనేకాక సాదా జీవనం- ఉన్నత ఆలోచనల స్థాయి జీవనంగా అందరూ భావించగలగాలి.

ఈ మొదటి అడుగు వేయగానే తన వద్ద సమయం, శ్రమ, నైపుణ్యం, మనోయోగాలే కాక సాధనాలు కూడా తగినంత ఉన్నాయని,

వాటిని సమయ అమూల్య పిలుపును పూర్తి చేయడానికి యుగదేవత చరణాలలో శ్రద్ధాంజలి రూపంలో సమర్పిస్తూ అసంఖ్యాక ప్రజానీకానికి అనుకరణీయ ఉదాహరణగా అవతరించబోతున్నానని అనుభవపూర్వకంగా తెలుసుకుంటాడు.

ఇందుకు ఉన్నత చదువులూ అవసరం లేదు. అధిక సంపద అవసరం లేదు. సుదీర్ఘ ఉపన్యాసాలతో ప్రజలను ప్రక్కతోవ పట్టించి, స్వంత వ్యక్తిత్వాన్ని డొల్లగా చేసుకుని, కేవలం ప్రభావితం చేయడానికే పరిమితమయ్యే ఆ నైపుణ్యం కూడా అవసరం లేదు. ఈ రోజులలో అన్ని క్షేత్రాలలో ఉపదేశకుల, వక్తల తుఫాను వచ్చింది. ఎత్తైన కుర్చీలో కూర్చొని, మెడలో మాల వేసుకుని మైకును అటూ ఇటూ కుదిపే దాహంతో ప్రతి ఒక్కరూ తపన పడుతున్నారు. ఒకరికి ప్రాముఖ్యత లభిస్తే ఇతరులు అలిగి కూర్చుంటారు.

సొంత సుఖ సాధనాలను తగ్గించుకోవడం పట్ల నిజమైన శ్రద్ధను ప్రదర్శించేవారు కుటుంబ సభ్యుల మధ్య సజ్జనోచిత జీవితాన్ని జీవిస్తున్నా కూడా వారిని సంయమనశీలురని, తపస్వులనీ, బైరాగులనీ చెప్పవచ్చు. తమ ఆదర్శ ప్రవర్తనతో అనేకమందిని ఎత్తుకు తీసుకెళ్ళడం, ముందుకు సాగే ప్రోత్సాహాన్నివ్వడం వారికి అత్యంత సరళంగా ఉంటుంది. అధ్యాత్మ దర్శనాన్ని ఈ ఆధారభూత సిద్ధాంతాలను ఆచరిస్తూ, ఇతరుల కంటే ఎక్కువ ఆదర్శవంతంగా జీవించే వర్గం నుండే ప్రస్తుతం యుగం పిలుస్తున్న అధ్యాపకులు భారీ సంఖ్యలో వస్తారు.



## 3. యుగచేతనా ప్రచార విస్తరణ

సంయమనం, సేవల రెండు వ్రతాలను ఆచరిస్తేనే ఆధ్యాత్మిక స్థాయి కర్మ యోగ సాధన సాధ్యమవుతుంది. లోక శిక్షణ ఇందులోకే వస్తుంది. విద్యా విస్తరణ అంటే ఇదే. దీని ద్వారానే ఆలోచనా క్షేత్రాన్ని ఆవరించియున్న వికృతులను నివారించడం జరుగుతుంది. మనిషి సరియైన రీతిలో ఆలోచించి పనిచేయడం మొదలుపెడితే వారికి దైవత్వం అదృశ్యంగా ఉండదు. తన కాంతిని, శక్తిని ప్రత్యక్షంగా చూపిస్తుంది. ఈ నిజాన్ని దృష్టిలో ఉంచుకుంటూ 5 లక్షల ప్రౌఢ పరిపక్వ పరిజనులు మరియు వారితో కలిసి ఉన్న 20 లక్షల యువ ప్రజ్ఞాపుత్రుల సృజన-సేన నిర్మాణం జరుగుతుంది. వీరిలో ఒక లక్షమంది పొరపాటున జారిపోయినా 24 లక్షలమంది ఎట్టి పరిస్థితులలోనూ తయారవుతారు.

సంయమన తపస్సుతో జీవిస్తూ, తీవ్రమైన కోరికలలో కోత విధించుకోవడం వలన ఎంతో తక్కువ సాధనాలతో జీవన చర్య సాధ్యమవుతుంది. తపన మరియు తన్మయత్వంతో జీవించే ప్రతి వ్యక్తి సమయాన్ని, శ్రమను, మనోయోగాన్ని మరియు సాధనాలను కుప్పతెప్పలుగా కూడబెట్టగలుగుతాడు. ఆ కూడబెట్టిన దానిని నవ నిర్మాణానికి వెచ్చించడం ద్వారా మహా పరివర్తన సాకారం కావడంలో ఎటువంటి సందేహమూ అవసరం లేదని చాటవచ్చు.

ప్రతి పరిజనునికి కనీసం రెండుగంటల సమయాన్ని తమ ప్రాంతంలో యుగ చేతనను వ్యాపింపజేయడానికి కేటాయించమని

చెప్పడం జరిగింది. 24 లక్షలమంది రెండు-రెండు గంటలు కలిపి 48 లక్షల గంటలవుతుంది. 6 గంటలను ఒక పనిదినంగా లెక్కిస్తే ఎనిమిది లక్షలమంది ఒకరోజు పనికి సమానమవుతుంది. దీనిని నవనిర్మాణ వివిధ ప్రయోజనాలలో వినియోగించగలిగితే ఒళ్ళు పులకరించే ఉత్సాహ పూర్వక వాతావరణం వెల్లివిరుస్తుంది.

24 లక్షలమంది కనీసం 20 పైసలే జమ చేయడం ప్రారంభిస్తే, అది ప్రతిరోజు నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలవుతుంది. దీనిని సృజన శిల్పి విద్యావిస్తరణ కోసం తమ తమ ప్రాంతాలలో మిత వ్యయంతో, తర్కయుక్తంగా వెచ్చిస్తే ఈ మాత్రంతోనే అనేక ప్రాంతాల నిర్మాణ అవసరాలు సహజంగానే తీరుతాయి. అప్పుడు ప్రభుత్వ సహాయాన్ని అడగవలసిన అవసరమూ ఉండదు. ఇంటింటి తలుపు తట్టి చందాలు అడగవలసిన అవసరమూ ఉండదు. చిన్న కుటుంబాల చిన్న అనుదానాల కలయిక ఎంత సమర్ధంగా ఉంటుందంటే దానిని అవగాహన చేసుకున్న ఏదైనా ఇల్లు లేదా గ్రామ నవయుగ కాంతుల గురించి నిత్యమూ వింటూ ఉండవచ్చు. ఒక కోటిమంది వ్యక్తులలో నవచైతన్యం వెల్లివిరుస్తుంది.

దుర్బుద్ధి వలన భ్రష్ట చింతన, దుష్ట ఆచరణ ఉత్పన్న మవుతాయి. దుర్బుద్ధిని కూడా బట్టల లాగనే సబ్బు, నీళ్ళతో కడగవచ్చు. ఆ రెండు స్వాధ్యాయం- సత్సంగం. దౌర్భాగ్యకర విషయం ఏమిటంటే ప్రస్తుతం ఈ రెండూ నామ మాత్రంగానే మిగిలిపోయాయి. వాటి సజీవ వాస్తవ స్వరూపం ఎక్కడ అదృశ్యమైందో తెలియదు. ఇక రెండవ విషయం మరొకటి ఉంది. యుగ సమస్యలకు అనుగుణంగానే ఈ



రెండింటి నిర్ధారణ జరుగుతుంది. యుగ చైతన్యం యుగద్రష్టల మనస్సుల నుండి ఉద్భవిస్తుంది. ఇదే విధంగా సత్సాహసం కూడా ప్రఖర ప్రతిభా సంపన్నత కలిగి ఉండటంతోపాటు ప్రస్తుత సమస్యలకు వ్యవహారిక రూపంలో సమాధానాలు ఇవ్వగలిగే వారికి మాత్రమే పనిచేస్తుంది.

శాంతికుంజ్ యుగనిర్మాణ ప్రణాళిక ద్వారా యుగసాహిత్యం ఈ రోజులలోనే సృష్టించబడింది. వాటి విలువ దాదాపు కాగితం, సిరా ఖర్చు ఎంత ఉంటుందో అంతే నిర్ణయించబడింది. దేనికీ కాపీ రైట్ లేదు. ఎవరైనా ప్రచురించవచ్చు. ఇదేవిధంగా సత్సంగం కోసం కూడా ఒక పరిమిత పరిధిలో ఆలోచనా ధారలను నిర్ణయించడం జరిగింది. ప్రవచనాలలో కూడా పరిమిత విషయాలలోకి లోతుగా వెళ్తేనే పని జరుగుతుంది. అన్యథా రోడ్లమీద ఏవో వ్యర్ధ ప్రేలాపనల ద్వారా గుంపును ప్రోగుచేసినట్లే ఉంటుంది. అటువంటి వ్యర్ధ ప్రలాపాలు వినడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువ. ఎందుకంటే వాటివలన విరుద్ధమైన హాని కారక చింతనకు లోబడతాము.

సత్సంగంలో రెండు భాగాలున్నాయి. ఒకటి-పాటలు. రెండవది ప్రవచనం. నేటి అవసరాలు తీర్చడానికి చౌకగా పుస్తకాలు ముద్రించబడినా ఇంకా ఎక్కువగా ప్రభావాన్ని చూపే వీడియో క్యాసెట్లు కూడా తయారుచేయబడ్డాయి. వీటిలో వ్యవస్థాపకుని ప్రవచనాలు, మాతాజీ పాటలు మరియు దేవ కన్యల సహకీర్తనలు మిళితమై ఉన్నాయి. ఒక వీడియో క్యాసెట్‌ను యుగపరివర్తన ఆధార భూత సిద్ధాంతాలను సంక్షిప్తంగా, సరళంగా అర్ధమయ్యే రీతిలో

తయారుచేయబడింది. ఇది శాంతికుంజ్‌లో లభిస్తుంది. దీనిని ఎవరైనా తమ టేప్ రికార్డర్ల ద్వారా జన సమూహంలో వినిపించి యుగప్రవక్త, యుగ గాయకుని భూమికను పోషించవచ్చు. యుగ చేతన విస్తృత ప్రచారానికి ఇది కూడా ఒక ఉపాయము.

విద్యావిస్తరణ కోసం సాహిత్యం మరియు వాక్కు రెండూ విస్తృతంగా ఉయోగించబడాలి. జ్ఞానరథం, సైకిల్ యాత్రలు, సద్‌వాక్య లేఖనం, సంచీ గ్రంథాలయం, సత్సంగం, దీపయజ్ఞం మొదలైన వాటి ద్వారా యుగశిల్పులు అన్ని ప్రాంతాలలో యుగచేతనా విస్తరణకు కంకణ బద్ధులు కావాలి. అలాంటి వాతావరణం తయారు చేయబడుతుంది. నిర్ణయించుకున్న పరిమిత సమయదానం ద్వారా ఈ పనులు చేయడం సాధ్యమే.

సంచీ గ్రంథాలయా ప్రక్రియ కొద్దిరోజులుగా విజయవంతంగాత జరుగుతున్నది. ఒక సంచిలో పుస్తకాలు వేసుకొని భుజానికి తగిలించుకొని తమ పరిచిత ప్రాంతాలకు వెళ్ళి, విద్యావంతులకు ఎటువంటి మూల్యం తీసుకోకుండా ఇచ్చి, చదివిన తరువాత స్వయంగా వెళ్ళి తిరిగి తీసుకోవాలి. అలా చదివిన వారికి పుస్తకంలోని విషయాన్ని నిరక్షరాస్యులైనా వారికి వినిపిస్తూ ఉండే బాధ్యతను కూడా స్వీకరించమని చెప్పాలి. ఈ ప్రక్రియలో యుగచైతన్యం గురించి చదువుకున్నవారికే కాక, చదువురాని వారికి కూడా సమానంగా అవగతమయ్యే, అనుప్రాణితమయ్యే అవకాశం లభిస్తుంది. చదివిన తరువాత ఇదే సాహిత్యాన్ని ఇంటి గ్రంథాలయ రూపంలో కూడా మార్చుకోవచ్చు. ఇందువల్ల పరివార స్థిరనిధి తయారై ఒక రకమైన



చైతన్య కిరణం ఆవిర్భవిస్తుంది. ప్రతినెలా క్రొత్త పుస్తకాలను ఖరీదుచేస్తూ పుస్తక భాండాగారం పెంచుతూ ఉండే అవసరం కూడా ఈ నిధి ద్వారా తీరుతుంది. ప్రతిరోజు పదిలేదా ఇరవై పైసలు ఎంత వీలైతే అంత సద్‌జ్ఞాన విస్తరణ కోసం పరిజనులు స్వేచ్ఛగా సమర్పిస్తారో దానితోనే ఈ నిధి తయారవుతుంది. ఇది చిన్నదే అయినా శక్తివంతమైన స్వాధ్యాయ ప్రక్రియ.

రెండవ భాగం‒ సత్సంగం. ఇందుకోసం ప్రజ్ఞా కేంద్రంలో సాప్తాహిక సత్సంగాలు జరుగుతాయి. వీటిలో సామూహిక కీర్తనలు, యుగసాహిత్య పఠనం ఆధారంగా ప్రవచనాలు జరుగుతూ ఉంటాయి. దానితోపాటు అగరుబత్తీలు వెలిగించి, కొన్ని దీపాలు పళ్ళెంలో పెట్టి దీప యజ్ఞ పుణ్య ప్రక్రియ కూడా పూర్తవుతుంది. అక్కడక్కడ సాప్తాహిక సత్సంగాల స్థానంలో ఇంటిలో ఎవరిదైనా పుట్టినరోజునాడు బంధుమిత్రుల సమక్షంలో ఒక చిన్న ఉత్సవం జరిపే ప్రక్రియ కూడా రూపొందించబడింది.

గోడల మీద ఆదర్శవాక్యాలు వ్రాయడం, అల్మారాలు, కిటికీలు, ఫర్నిచర్, మొదలైన వాటిమీద స్టిక్కర్లు అంటించే పద్ధతులు కూడా సాటిలేని కార్యాలే. ఇవి అటుగా వచ్చేవారిని తమవైపు ఆకర్షించుకుంటాయి. చదివేవారి మస్తిష్కంలో ఒక విద్యుత్ లాంటి మెరుపును మెరిపిస్తుంది. ఈ కార్యం వీధివీధిలో చక్కగా జరుగుతూ ఉంటే ఈ మాట్లాడే గోడలు పాదచారులకు ఆదర్శవాద ప్రేరణలను అర్థమయ్యేలా నేర్పుతూ ఉంటాయి.

## 4. నవనిర్మాణమునకు సాటిలేని ఆధ్యాత్మిక సాధన

కంటికి కనిపించే ఈ శరీరమే కాక అదృశ్య స్థితిలో మరో రెండు శరీరాలు కూడా ఉన్నాయి. వాటిని సూక్ష్మ శరీరం, కారణ శరీరం అంటారు. సూక్ష్మ శరీరంలో దూరదృష్టి, కారణ శరీరంలో భావ సంవేదనలు నివాసముంటాయి. ఈ రంగాలలో వాటికి కావలసిన అవసరాలు నిరంతరం లభిస్తూ ఉంటే అవి ఆరోగ్యంగా సమతుల్యంగా ఉంటాయి. వీటి మీద స్వాధ్యాయ సత్సంగాల ప్రభావం కూడా పడుతుంది. అయినా నిర్ధారిత సాధనా పద్ధతిని కూడా ఆచరిస్తూ ఉంటే ఇంకా బాగుంటుంది. దీనివలన పై రెండు కేంద్రాలలో ప్రగతి ఇంకా ఎక్కువగా సాధ్యమవుతుంది. సూక్ష్మ శరీరం కోసమే జపం, కారణ శరీరం కోసం ధ్యానాన్నీ అనుభవజ్ఞులైన సాధనా వైజ్ఞానికులు నిర్ధారించారు.

జపం ప్రయోజనం కోసం అనేక మతాలలో వాటి వాటి నియమాలు, నిర్ణయాలు ఉన్నాయి. కాని సార్వభౌమిక స్థాయిలో పరిశీలించి, పరీక్షించి చూస్తే గాయత్రీ మంత్రం సార్వజనిక స్థాయిదిగా తెలుస్తుంది. దాని జపం, పునరావృతం చేస్తే వ్యక్తులలో నిగ్రహంతో కూడిన ప్రతిభ ఉదయిస్తుంది. దానితోపాటు అదృశ్య వాతావరణంలో కూడా ప్రేరణాప్రద తత్వాలు వృద్ధి చెందుతాయి. కనీసం 108 మంత్రాల ఒక మాల జపిస్తే అంతరాళాల్లో జ్ఞానం లాంటి స్ఫూర్తి అనుభవమవుతుంది. ఎంత ఎక్కువ జపం చేస్తే అంత ఎక్కువ లాభదాయకం. కాలకృత్యాలు, స్నానాది కార్యాలు పూర్తి చేసుకొని



శుద్ధ స్థలంలో కూర్చొని జలం, అగ్ని సమక్షంలో జపం పూర్తి చేయడం మంచిది. పూజా మందిరంలో ఒక చిన్న జల కలశాన్ని ఉంచి, అగరుబత్తీలు వెలిగించి వాతావరణాన్ని అనుకూలంగా తయారుచేసుకోవాలి. అలాంటి పవిత్ర ఆచరణ సాధ్యం కానివారు స్నానం చేయకుండా కూడా మౌన మానసిక జపం చేయవచ్చు. ఒక మాల జపానికి సుమారు అయిదు నిమిషాలు పడుతుంది. ఈ మాత్రం సమయాన్ని కేటాయించడం ఉత్సాహవంతులైన శ్రద్ధాళువులకు అంత కష్టమేమీ కాదు. ఈ ప్రయత్నం ఆధారంగా సూక్ష్మ శరీరంలో ఉండే ఇరవైనాలుగు గ్రంథులు జాగృతమవుతాయి. తద్వారా గుణ, కర్మ, స్వభావాలు సంస్కరించబడతాయి. మేధస్సు రాటుదేలుతుంది. ప్రతిభ ఉదయిస్తుంది.

కారణ శరీర లోతుల్లోకి వెళ్ళాలంటే ధ్యాన ధారణను ఆచరించడం అవసరం. అనేకమంది తమతమ ఇష్టదైవాలను ధ్యానిస్తూ ఉంటారు. అయితే ఆప్త అనుభవజ్ఞుల ప్రతిపాదనలు మరియు స్వంత ప్రయోగాల ద్వారా ప్రాతఃకాల సూర్య ధ్యానం అత్యుత్తమమైనదని తెలుసుకోవచ్చు. వీలయితే ఉదయిస్తున్న సూర్యుడిని ప్రత్యక్షంగా కూడా దర్శించవచ్చు. జల అర్ఘ్యం కూడా ఇవ్వవచ్చు. కానీ నియమిత సమయానికి ఆటంకాలు ఎదురై ప్రత్యక్ష దర్శనం సాధ్యం కాకపోతే మానసిక ధ్యానం కూడా అదే స్థాయిలో చేయవచ్చు.

ప్రభాత కాల అరుణ కాంతుల ధ్యానము– దర్శనంతో పాటు దివ్య కేంద్రంనుండి వెలువడుతున్న కిరణాలు సాధకుని ప్రత్యక్ష శరీరంలోను, సూక్ష్మ శరీరంలోను, కారణ శరీరంలోను ప్రవేశిస్తున్నట్లు

భావన చేయాలి. ఈ మూడింటిలోనే వెలుగు నిండుతున్నదనీ, దానితోపాటు శక్తి, వేడి, కాంతి కలగలసిన తేజస్సు లభిస్తున్నది అని భావించాలి. స్థూల శరీంరలో ఓజస్సు, సూక్ష్మ శరీరంలో తేజస్సు, కారణ శరీరంలో వర్చస్సు ఉదయిస్తున్నాయి. రోమ రోమం, కణకణం సవితా శక్తి-కాంతితో నిండుతున్నది. వ్యక్తిత్వం ఓజస్వి, మనస్వి, తపస్విగా తయారవుతున్నది. సవిత-సాధకుడు, అగ్ని- ఇంధనంలాగా పరస్పరం ఏకీభూతమవుతున్నారు. ఆదాన- ప్రదానాలు, సమర్పణ-అనుగ్రహాల క్రమం నిరంతరం సాగుతూ ఉన్నది. ఇది దైనిక సాధన. దీనిని శ్రద్ధ, తత్పరతతో చేసేవారు నిత్య కర్మలో ఒక అవిచ్ఛిన్న అంగంగా చేసుకోవాలి.

ఇది యుగసంధివేళ. ఇరవైయ్యవ శతాబ్దం అంతిమ చరణం గందరగోళ పరిస్థితులతో నిండి ఉంటుంది. ప్రసవ వేదన అనుభవించవలసి వస్తుంది. నవ శిశు ఆగమన ఉత్సాహపూర్వక సమాచారం కూడా లభించవచ్చు. జనన మరణాల ఆది-అంత పరిస్థితులు కూడా ఇలాంటి గందరగోళ పరిస్థితులతోనే ఉంటాయి.

రాత్రి సమాపన మరియు ప్రభాత ఆగమనాన్ని సంధ్యాకాలం అంటారు. అందులో ప్రతి ఒక్కరూ సాధారణ క్రియా కలాపాలకంటే నూతన స్థాయి క్రియాకలాపాలను ఆచరించవలసి వస్తుంది. యుగసంధిలో కూడా శాంతికుంజ్ ఒక పన్నెండు సంవత్సరాల ప్రణాళికను తయారుచేసింది. ఇందులో పది సంవత్సరాలు గడిచిపోయాయి. రెండు సంవత్సరాలు మిగిలి ఉన్నాయి. ఈ కాలంలో ఒక ఆధ్యాత్మిక సామూహిక మహాఅనుష్ఠానం జరుగుతూ ఉంది. -



అదే ప్రతిరోజూ 24 కోట్ల గాయత్రీ మంత్ర జపం. ఇతరులకు ఈ లక్ష్యం హిమాలయాలంత పెద్దదిగా అనిపించవచ్చు. కాని మన 24 లక్షల పరిజనులు ఒక మాల గాయత్రీ జపం, ఐదు-పది నిమిషాలు సవితా ధ్యానం నిరంతరం చేస్తూ ఉంటే సంకల్పిత సాధన చక్కగా పూర్తవుతుంది.

ప్రచార క్రమం వేగంగా జరుగుతూ ఉంది. ఈ సాధనల పూర్ణాహుతి 1995 మరియు 2000 సంవత్సరంలో జరుగుతుంది. ఈ రెండు పూర్ణాహుతులలో ఒక్కో కోటి మంది వ్యక్తులు పాల్గొంటారు. ప్రధమ చరణానికి చెందిన వీటన్నింటికి పూర్ణాహుతి చేసి తరువాతి నూతన సోపానం లోకి ఇంకా ఎక్కువ శ్రద్ధా, సంవేదనలతో, ఉత్సాహ-సాహసాలతో ప్రవేశించవలసి ఉంటుంది. ఇందువలననే రెండు పూర్ణాహుతుల ప్రణాళిక తయారుచేయబడింది. ఇంతమందిని ఒకచోట చేర్చడం సాధ్యం కాకపోతే మిషన్ ద్వారా నడుస్తున్న 24 వందల ప్రజ్ఞా కేంద్రాలలో విభజించవచ్చు. ఈ విరాట్ పూర్ణాహుతి లక్ష్యం యథావిధిగా ఉంటుంది. అయితే దానిని ఒకచోట లేదా అనేక చోట్ల చేయాలా అనే విషయం అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయించబడుతుంది.

సామూహిక శక్తి ఎటువంటిదో అందరికీ తెలిసిందే. శోభాయమానమైన భవనం అసంఖ్యాక ఇటుకలు కలిస్తేనే తయారవుతుంది. అనేక దారాలు కలిసి గుడ్డ తయారవుతుంది. గడ్డిపోచలు కలిసి ఒక శక్తివంతమైన తాడు తయారవుతుంది. సైనికుల సముదాయాలు కలిసి సమర్ధ సైన్యం రూపాన్ని సంతరించుకుంటుంది.

తేనెటీగలు కలిసిమెలిసి తుట్టెను తయారుచేసి తేనెను కూడబెడతాయి. దేవతల సంయుక్త శక్తితోనే దుర్గాదేవి అవతరణ సాధ్యమైంది. ఋషి రక్తంతో నిండిన కుండనుండి సీత ఉద్భవించింది. అణువుల కలయికతో ఈ దృశ్య జగత్తు నిర్మించబడింది. నవయుగ అవతరణలో కూడా బుద్ధుని పరివ్రాజకులు, గాంధీజీ సత్యాగ్రహుల లాంటి వ్యక్తుల సామూహిక సంస్థ అవసరం.

యుగసంధి మహాపురశ్చరణను, నవయుగ జ్ఞానగంగను భూమిమీద అవతరింపజేసే సమ్మిళిత స్థాయికి చెందిన భగీరథ సాధనగా చెప్పవచ్చు. లఘుస్థాయినుండి విభు స్థాయికి మార్చే మత్స్యావతార భూమికను అది పోషించి తీరాల్సిందే. ఇందువలననే దేవ మానవులను ఒక గొడుగు క్రిందికి తీసుకురావడం అనివార్యం. ఈ సందర్భంగా 1958లో ఒక సహస్ర కుండీ గాయత్రీ మహాయజ్ఞ ప్రథమ ప్రయోగం గాయత్రీ తపోభూమి మథురలో జరిగింది. యుగ నిర్మాణ ప్రణాళిక విస్తృత రూపు రేఖలు ఆ సందర్భంగానే తయారయ్యాయి. అప్పటినుండి ఇప్పటివరకు నైతిక, బుద్ధిగత మరియు సామాజిక రంగాలలో ఆశ్చర్యకరమైన క్రియాకలాపాలను నిర్వహించింది. ఇంజను యొక్క ఒక బలమైన తోపుడుతో భోగీలన్నీ పట్టాల మీద పరుగులు తీస్తయి. ఇప్పుడు 1990 నుండి 2000 వరకు దాదాపు పది సంవత్సరాలలో ఎంతో సామర్థ్యం ఆర్జించబడుతుంది. పూర్ణాహుతి రూపంలో వేసిన బలమైన దెబ్బ 21వ శతాబ్ది ఉజ్వల భవిష్య ప్రత్యక్ష దర్శనాన్ని చేయిస్తుంది.



## 5. వాణి ద్వారా యుగచేతనా ప్రచార విస్తరణ

ప్రస్తుతం సాధారణ ప్రజల ఆలోచనా విధానం లోభ, మోహ అహంకారాలతో కలిసి ఉంది. ఇది ఎంత అవాంఛనీయమైనదైనా కూడా విడిచిపెట్టలేని మోహపు అలవాటుగా తయారైంది. ఈ స్థితిని పూర్తిగా మార్చివేయాలి. క్రియాకలాపాలు, ఆలోచనలు, ఆకాంక్షలలో సమూలమైన మార్పుతేవాలి. వాటిని స్వతంత్ర చింతన, నూతన నిర్ణయాలుగా సూచించగలగాలి. మనం చెప్పినదే మంచిది, ఇతరులు చెప్పినది చెడ్డది అన్న నమ్మకం సరియైనది కాదు. సత్య దర్శనం ఎక్కడనుండి లభిస్తే అక్కడ నుండే గ్రహించాలి. మంచిని అంగీకరించడంలో మనం రాజహంస లాంటి పాలు– నీళ్ళ విచక్షణా నీతిని సొంతం చేసుకోవాలి. ఆలోచనా క్రాంతి స్వరూపం కూడా ఇదే.

ఆలోచనలను ప్రభావితం చేసే రెండు ప్రక్రియలు సాధారణ ప్రజలకు తెలుసు. ఒకటి వాక్కు, రెండు కలం. వీటిలో మొదటి దాని ద్వారా సత్సంగాలు జరుగుతాయి. రెండవది స్వాధ్యాయానికి కావలసిన సరంజామాను అందిస్తుంది. వాణి ద్వారా విద్యావంతులు, నిరక్షరాస్యులు ఇద్దరూ కూడా ప్రయోజనాన్ని పొందగలుగుతారు. రచనలను నిరక్షరాస్యులు చదవలేరు. కాని వినడం వారికీ సాధ్యమే. ఈ రెండింటిని ఉలి– సుత్తి అని భావించి బండరాయి లాంటి క్రూర స్వార్థాన్ని యుగానికి అనుగుణమైన రూపంలోకి పోతపోయాలి. వాణి మరియు కలాలను ప్రచండ అస్త్ర– శస్త్రాలుగా భావించి విస్తృతంగా

వ్యాపించియున్న అసురత్వంతో పోరాడడానికి రొమ్ము విరుచుకొని యుద్ధరంగంలోకి దిగాలి.

సత్సంగాల పేరుమీద కుళ్ళి, కృశించిన చెత్త మనుషులు తలలు మీద రుద్దే ప్రక్రియ జరుగుతున్నా ఈనాటి సమస్యలకు ఆదర్శవంతమైన వ్యావహారిక సమాధానాన్ని అందించగలిగినప్పుడే దాని ప్రయోజనాన్ని అంగీకరించగలము. స్వాధ్యాయం విషయంలో కూడా ఇదే పద్ధతిని అనుసరించాలి. అది ఎవరో పురాతన వ్యక్తి ద్వారా, పురాతన భాషలో వ్రాయబడి ఉండవలసిన అవసరం లేదు. పురాతనమైనదే మంచిదని గుడ్డిగా నమ్మాల్సిన పనిలేదు. ముసలి వారిలో కూడా మోజుగలవారు ఉండవచ్చు. యువకులలో కూడా బాధ్యతాయుతమైన మాటలు చెప్పేవారుండవచ్చు. దేనిని అంగీకరించాలి? దీనికి సమాధానం ఒక్కటే-ఎంతవరకు అర్థమైనది? దానిలో నిజమెంత? తర్కం ఎంత? సులువుగా మింగుడుపడుతుందా లేదా? ఉత్కృష్ట వాతావరణాన్ని ఉత్పన్నం చేయగలుగుతుందా లేదా? అని పరీక్షించాలి. లేఖిని, వాక్కులను ప్రస్తుత కాలంలో ఈ స్థాయిలోనే ప్రయోగించాలి.

అందరికీ తెలిసిన వాణి ప్రయోగం వ్యాఖ్యానాల, ప్రవచనాల రూపంలోనే జరుగుతూ వచ్చింది. కాని అందుకోసం ఎక్కువమంది ప్రజల సముదాయం ఒకచోట చేరాలి. దాని స్వరూపం ఒక సభా ఉత్సవం లాగా ఉండకపోయినా కనీసం పరామర్శల గోష్ఠి లాగానైనా ఉండాలి. ఇంతటి సరంజామాను కూడగట్టడం ప్రస్తుతం అత్యంత ఆడంబరంతో కూడిన స్వార్ధంగా తయారైంది. ర్యాలీలు, సమ్మేళనాలు



నిర్వహించడంలో ఎన్ని బాధలు పడవలసి ఉంటుందో, ఎంత పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తుందో అవి నిర్వహించేవారికే తెలుస్తుంది. ఇక అధిక సంఖ్యలో జన సమీకరణ ఒక తొక్కిసలాటగా తయారవుతుంది. ధ్వనిని వ్యాపింపజేసే సాధనాల ద్వారా వినేవారి మనసులలో ఆదర్శవాద ఉల్లాసాన్ని ఉదయింపజేసే ప్రేరణలు కూడా ఉదయించవు.

పూర్వం మైకులు లేవు. అందువలన అధిక ప్రజలను కూడగట్టే ఉత్సవాలు, ఊహల్లోకి కూడా వచ్చేవి కావు. ఆ రోజులలో చిన్న చిన్న కథా ప్రవచనాలతో పని జరిగేది. మనం తిరిగి ఆ పురాతన పరంపరలోకే అడుగుపెట్టాలి. చిన్నచిన్న గ్రామాల వీధులలో, పేటలలో వ్యాపించియున్న జన సముదాయాన్ని చిన్న చిన్న సభల ప్రక్రియ ద్వారా ప్రభావితం చేయాలి. ఎన్నికలలో నిలబడే వారు కూడా ఈ పద్ధతినే అనుసరిస్తారు.

కొండ స్వయంగా మన ఇంటికి రానపుడు మనమే దాని దగ్గరకు వెళ్ళి శిఖరానికో లేదా లోయలోకో చేరడమే ఏకైక మార్గం. నిద్రావస్థలో ఉన్న ప్రజలను కునికిపాట్ల మత్తునుండి బయట పడవేసి, ఒక్క కుదుపు కుదపడానికి మనమే స్వయంగా పరుగులు తీయాలి. అందుకోసం ప్రజ్ఞాపురాణ విజయవంతమైన ప్రయోగం దీర్ఘకాలంగా జరుగుతూ వస్తున్నది. ఇప్పుడు పండుగలు-పబ్బాలు సెలవు దినాలు కూడా ఇందుకు ఉపయోగకరంగా భావించడం జరుగుతోంది. ప్రజలను ఏకత్రితం చేసి పండుగలతో జోడించబడియున్న

ప్రగతిశీలతను ఉదయింపజేసి మరియు ప్రజలను అవసరమైన పరివర్తనవైపు ప్రోత్సహించాలి. మేళాలు, ప్రదర్శనలు కూడా ఈ విషయంలో ఫలప్రదంగా ఉంటాయి.

ఒక నిరంతర అభినవ ప్రయోగం మరొకటి ఈ రోజులలో ఆవిష్కరించబడింది. బ్యాటరీలు, టేప్ రికార్డర్, లౌడ్‌స్పీకర్‌లు బిగించియున్న ఒక జ్ఞాన రధాన్ని తయారుచేయాలి. అందులో ఉచితంగా చదవడానికి లేదా అమ్మకానికి యుగసాహిత్యాన్ని కూడా అందుబాటులో ఉంచాలి. దానిని వీధులలో, పేటలలో రద్దీగా ఉండే మార్కెట్ బజారులలో తిప్పాలి. యుగచేతనా పరిపూర్ణ యుగసంగీతం వినిపిస్తూ ఉండాలి. ప్రవచనం జరుగుతూ ఉండాలి. ఎక్కువ ఉత్సాహాన్ని చూపేవారికి యుగసాహిత్యాన్ని చదవడానికి ప్రోత్సహించాలి. ఈవిధంగా ప్రభాత భేరీలు నిర్వహించడం వాడవాడలా ప్రజా చైతన్యాన్ని జాగృతం చేయడం, చిన్న చిన్న సభలు నిర్వహించడం లాంటి బహుముఖ కార్యక్రమాలు రోజంతా నడపవచ్చు. దీనిని తిప్పడానికి ఏ సాధారణ తెలివితేటలు గల వ్యక్తియైనా సరిపోతాడు. వక్త, గాయకుడు, ప్రచారక స్థాయి వ్యక్తి కావలసిన అవసరం లేదు. కొద్దిపాటి తెలివితేటలుంటే చాలు, జ్ఞానరధాన్ని వాడ వాడలా తిప్పుతూ ఏ పెద్ద మార్కెట్ లేదా నగర నలుమూలలా యుగ సందేశాన్ని చేరవేయవచ్చు.

ఇందుకోసం రెండు పద్ధతులు అనుసరించవచ్చు. ఒకటి



మామూలు సైకిల్ మీద ప్రచార సామగ్రి బిగించాలి. దీనిమీద ప్రయాణిస్తూ ఎక్కువ ప్రాంతాలలో పనిచేయవచ్చు. రెండవది-ఒక చిన్న నాలుగు చక్రాల బండిలో సామగ్రి అంతా బిగించి ఇళ్ళు, వాడలు, పార్కులు, దేవాలయాలు, మార్కెట్లు మొదలైన జన సమ్మర్ధ ప్రాంతాలలో ఉంచి నవయుగ సందేశాన్ని పాటలు, ప్రవచనాల మాధ్యమంగా అందచేయవచ్చు.

పైన చెప్పిన వాహనాలలో రోజంతా పనిచేయగలిగే బ్యాటరీ ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి కరెంటుతో, చార్జర్ ద్వారా మరల పనిచేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. ఈ మూడు రకాల ప్రచారాత్మక ప్రయోగాల ఖర్చు కూడా ఏ సాధారణ వ్యక్తియైనా భరించగలిగే స్థాయిలోనే ఉంటుంది. సైకిల్ రెండు వేలల్లో, నాలుగు చక్రాల బండి మూడున్నర, నాలుగు వేల రూపాయలలో తయారవుతాయి. సైకిల్ లేదా జ్ఞానరథం ముందుగానే ఉండి ఉంటే దాని విలువ ఇంకా తక్కువగా ఉంటుంది.

ఈ వ్యవస్థ సాధ్యం కాని చోట కంజీరా, మంజీరాల ఆధారంగా ఇద్దరు వ్యక్తులు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టవచ్చు. ఇది ఇరవై, ఇరవై అయిదు రూపాయల ఖర్చుతో సాధ్యమవుతుంది. ఎక్కడ పది-ఇరవై మంది గుమికూడి ఉన్నా మన యుగ ప్రతిపాదనలను సునాయాసంగా ప్రారంభించవచ్చు.

## 6. జన మానసాన్ని రంజింపజేస్తూ లోక కళ్యాణ కార్యక్రమాలు

యుగచేతనా స్వరూప నిర్ణయం, దాని రచనల ముద్రణ శాంతికుంజ్, హరిద్వార్ మరియు యుగనిర్మాణ యోజన, మధుర నుండి స్వల్ప సాధనాల ద్వారా జరుగుతున్నది, అయినా వాటి గుణకారక స్వభావం వలన జనరంజకంగా ఉంటున్నాయి. వీటి ఖరీదు ఎంత చౌకగా ఉంచడం జరిగిందంటే ఈ స్థాయి ముద్రణాలయాల పంక్తిలో ఇది ఎంతో కీర్తివంతమైనదని చెప్పవచ్చు. దీనిని వ్యాపార దృక్పథంనుండి వేరుగా చేయబడింది. సుమారు కాగితం, ముద్రణ ఖర్చులు ఎంత అయితే అంతే నిర్ణయించబడింది. కనుక క్రైస్తవ మిషనరీలు ప్రచురించే, ప్రచారం చేసే స్థాయికి సమాన స్థాయిగావీటిని పోల్చవచ్చు.

ప్రస్తుతం చేపట్టవలసిన విస్తృత కార్యక్రమం యుగ–మహనీయుల మండళ్ళను తయారుచేయడం, ముద్రణ కోసం ఒక పెద్ద కర్మాగారం లాంటి వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రాంతీయ భాషలలో ఎన్నో భాషలు తమ వర్చస్సును ప్రపంచంలోకి విశాల భాగాలలో ప్రసరింపజేయగలిగేవి ఉన్నాయి. దానిలో వారి జీవన విధానం, ఆలోచనా పరంపర కలగలసి ఉన్నాయి. వాటిని ఆధారంగా చేసుకోవాలంటే, ఆ ప్రాంత వాసుల వర్తమాన నమ్మకాలతో సరితూగే విధంగా వ్యావహారిక ప్రగతి స్వరూపాన్ని అందజేయవచ్చు. అయితే అందులో మౌళిక ఆదర్శాల స్వరూపం యధావిధిగా ఉండాలి.



క్రైస్తవ మత ఒక చిన్న ప్రాంతానికి చెందినది. అయినా వారు తమ ఆలోచనా ధారలను విస్తృతం చేయడం కోసం బైబిల్ మొదలుకొని చిన్న చిన్న పుస్తకాల వరకు దాదాపు అన్నీ ప్రపంచ భాషలలో కోట్లాది సంఖ్యలో ముద్రించారు. తగిన వ్యక్తులకు చేరవేశారు. ఈ కారణంగానే ఆ ఆలోచనా ధారలతో ప్రభావితమైన ప్రపంచంలోని మూడవ వంతు జనాభా ఆ మతంలోకి ప్రవేశించారు.

సామ్యవాద దేశాలు కూడా తమ పరిమిత ప్రాంతాలలోనే కాక ప్రపంచంలోని అనేక భాషలలో తమ అభిప్రాయాలను ప్రచురించారు. ప్రభుత్వాలు తమ తమ విధానాలను స్పష్టీకరించడానికి ప్రచార ప్రచురణల మీద పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. అది అకారణమైనదీ కాదు, అనావశ్యకమైనదీ కాదు. ఇప్పుడు ప్రజల మనసులు ఎంత సమర్ధవంతంగా తయారయ్యాయంటే, ఇవి లేకుండా అసంఖ్యాక ప్రజల మద్దతు కూడగట్టడం అసంభవం. యుగ పరివర్తన ప్రక్రియపై వాటికంటే చాలా పెద్దది. దాని ప్రత్యక్ష సంబంధం ప్రపంచంలోని 600 కోట్ల మందికి చేరుతుంది. విశాల జన సముదాయంలో నవయుగం పట్ల ఉత్సుకతను, శ్రద్ధను ప్రయత్న పరాయణతను ఉత్పన్నం చేయకపోతే అది చిరకాలం వరకు వెనుకబడి సంకెళ్ళలో బంధించబడి ఉంటుంది.

ప్రపంచంలో ఇప్పటికీ ఏకత్వ–సమానత్వాలను ఆచరించగలిగే ఉత్సాహం ఉదయించకపోవడం దురదృష్టం. ఈ విషయంలో భాషలలో భిన్నత్వం కుష్ఠులో తామరలాంటిది. ఏ ఒక్క భాష ఆధారంగానూ

విశ్వమానవులందరి చెంతకూ ఉజ్వల భవిష్య సందేశాన్ని, వెలుగులను ప్రసరింపజేయడం సాధ్యం కాదు. ఇలాంటి దశలో విభిన్న భాషా ప్రాంతాలకోసం వాటికి అనుగుణంగానే ఆయా భాషలలో ప్రచురించవలసి ఉంటుంది.

ఇపుడు లోక చైతన్యానికి దిశా నిర్దేశం చేసే మరో శక్తివంతమైన మార్గం ప్రచండ శక్తితో ముందుకు వచ్చింది. అందులో ఒకటి సినిమా. దీనికే మరో చిన్న సోదరుడు వీడియో, సి.డి.లు, వీటి ద్వారా దృశ్య, శ్రవణ రెండింటి ద్వారా లోక చైతన్యాన్ని అసాధారణంగా ప్రభావితం చేశాయి. ఇవి సాహిత్యం కంటే ఇంకా ఎక్కువగా ఉపయోగపడతాయి. ప్రపంచంలో మూడవ వంతు మాత్రమే ఉన్న విద్యావంతులకే కాక మూడింట రెండు వంతులున్న నిరక్షరాస్యులు కూడా వీటిద్వారా ప్రభావితం అవుతున్నారు.

దూరదర్శన్, ఆకాశవాణి, ఈ రెండూ ప్రభుత్వ అదీనంలో ఉన్నాయి. అవి తమ ఉద్దేశ్యాలను, భావాలను మాత్రమే ప్రజలకు అందిస్తాయి. వాటితోపాటు కాముకతను ప్రేరేపించే దుష్ప్రవృత్తులను మనోరంజకం పేరు మీద ప్రేక్షకుల మనసులను దుష్ప్రభావం చేయగలుగుతున్నాయి. ఈ రెండు స్వార్ధ సాధనాలను యుగ చేతనకు అనుగుణంగా నడిపించవచ్చు. దీని మీద ఏ మాత్రం ఆశలేకపోయినా, వీటిని సమర్ధ సంస్థల ద్వారా నడపగలిగే సులభ మార్గాన్ని అనుసరించవచ్చు.



టేప్ రికార్డర్ ద్వారా ఒక చిన్న ప్రాంత అవసరాలు తీర్చవచ్చు. సినిమాలు తీసేవారు కొంచెం సాహసించి ఆలోచనా క్రాంతికి చెందిన గొప్ప ఆవశ్యకతను గుర్తించగలిగితే వారు కూడా ఈ విషయంలో ఎన్నదగిన సహకారాన్ని అందించినవారవుతారు. ఇక దాని చిన్న సోదరుడు వీడియో కూడా తన బలహీనమైన కాళ్ళు, రెక్కలతో ఏదోవిధంగా ఎగురుకుంటూ జనసముదాయంలో ఒక పెద్ద భాగాన్ని ప్రభావితం చేయవచ్చు. సాధ్యమైతే సమర్ధులైన వ్యక్తులు ఈ రెండు మాధ్యమాలను ప్రజల వద్దకు ఎంతో చౌకగా, సులభంగా చేరవేసి కాల అవసరాన్ని పూర్తి చేయడంలో గర్వించదగ్గ భూమికను పోషించవచ్చు. గ్రామోఫోన్ రికార్డు పరిశ్రమ మరియు స్లైడ్ ప్రొజెక్టర్లు కాలానికి అనుగుణంగా పరుగెత్తలేక వెనుకబడ్డాయి. అయితే ఎక్కడ అవసరమో అక్కడ వెనుకబడిన ప్రాంతాలలో, వెనుకబడిన వర్గాలలో అవి కూడా తమ భూమికను నిర్వహించడంలో ఇప్పటికీ ఉపయోగపడతాయి.

ఒకానొకప్పుడు జనశక్తి ఆధారంగా జరిగే ప్రచార ప్రయోజనాలు కూడా గ్రామ గ్రామాలకు అందేవి. లోక రంజనంతో పాటు లోక కళ్యాణ కార్యాలు కూడా జరుగుతూ ఉండేవి. వాటిద్వారా జీవన భృతి కూడా లభించేది. లోక రంజనంతోపాటు లోక కళ్యాణ ప్రచార కార్యం కూడా చాలా విస్తృతంగా జరిగేది. కానీ పెరుగుతున్న యాంత్రిక నాగరికత కారణంగా అవి ఊగిసలాడుతున్నాయి.

రామలీలలు, రాస లీలలు, నాటకాలు, సంగీత మండళ్ళు, తోలుబొమ్మలు మొదలైన వాటి ద్వారా కొంత కాలం క్రితం వరకు పెద్ద పెద్ద కార్యాలు సాధ్యమయ్యేవి. వేలాదిమందికి జీవనభృతి లభించేది. అయితే ఇప్పుడవి కుటీర పరిశ్రమలలాగే ఉపేక్షించబడుతున్నాయి. ఒక విధంగా వాటి అస్తిత్వమే అంతరించిపోతూ ఉంది. గ్రామలలో జరిగే సంతలు చిన్న చిన్న పరిశ్రమలకు అసాధారణ రీతిలో ప్రోత్సాహాన్నిచ్చేవి. కానీ ఈనాటి పరిస్థితులను చూస్తే వాటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది. అయినా కూడా చైతన్యం గల ప్రతిభా వంతులు కొంత ప్రయత్నిస్తే కొద్దిపాటి మార్పులు చేర్పులతో అవి కూడా మాధ్యమంగా తయారుకాగలవు.

పెద్ద పెద్ద వ్యవస్థలు తమ చేతులలో లేనివారు కూడా తమ తమ ప్రాంతాలలో ఏదో ఒక ప్రచార మార్గాన్ని ఎంచుకోవచ్చు. నాటకాలు, అభినయాలు, నాట్యాలు మొదలైన వాటికి కావలసిన వ్యవస్థ అందుబాటులో లేకపోతే తమ కంటే చిన్నవారికి కథలు, ఆదర్శవంతుల జీవిత చరిత్రలు వినిపిస్తూ, వాటిమీద పాటలు రచించి, కంజీరా లాంటి వాద్యాల ఆధారంగా అడుగడుగునా వినిపించవచ్చు. ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ కంటే చిన్న పిల్లలకు చదవడం, వ్రాయడం నేర్పడంలో సహకరించగలుగుతారు. పెద్దల మాట అటుంచితే చిన్నవారికి ఆదర్శవాద ప్రేరణలు ఇవ్వడంలో మనందరం ఉపయోగపడగలము.



## 7. తీర్థయాత్రల ఆదర్శం

దక్షిణ ఆఫ్రికా నుండి గాంధీజీ తిరిగి వచ్చి దేశ సేవలో పాల్గొనే కోరికను వ్యక్తపరచినపుడు గోఖలే ఆయనకు ముందు ఒకసారి పూర్తి దేశయాత్ర చేసి ప్రజల పరిస్థితి ఏమిటో తెలుసుకోమని సలహా ఇచ్చారు. గాంధీజీ అందుకు అంగీకరించారు. యాత్రకు బయలుదేరారు. దేశ వెనుకబాటుదనాన్ని చూసి మనసులో ఒక కసిని పెంచుకొని తిరిగి వచ్చాడు. కొద్దిమంది మహిళలను సగం ధోతి ధరించి స్నానం చేయడం, రెండవ దానిని ఆరబెట్టి కట్టుకోవడం చూశాడు. ఆ పేదరికాన్ని చూసి ద్రవించిపోయాడు. ఆ రోజు నుండే కొల్లాయి ధరించి తిరిగే వ్రతానికి పూనుకున్నాడు.

ధన ధాన్యాదులతో కళకళలాడే వాతావరణంలో విశ్రాంతిగా జీవించే వారికి దేశవాసులు ఏ స్థితిలో ఉన్నారు? ఇరుగుపొరుగువారి పట్ల బాధ్యతను నిర్వహించడం అంటే ఏమిటి? అర్థం కాదు. దేశాటన ద్వారా వీటిని ప్రత్యక్ష అనుభవపూర్వకంగా తెలుసుకోవచ్చు.

'పిక్నిక్' మనసును తేలికపరిచే ఒక మంచి మనోరంజన కార్యక్రమం. నాగరిక ప్రజలు దీనిని అత్యంత ప్రభావ పూరితమైన సార్థక వినోదంగా పరిగణిస్తారు. పర్యటనల కోసం ప్రభుత్వ కార్యాలు కూడా తమ ఉద్యోగులకు, విద్యార్థులు- ఉపాధ్యాయులకు సెలవులు ఇస్తూ ఉంటాయి. తద్వారా వారు సరికొత్త తాజాదనంతో తిరిగివచ్చి భవిష్యత్తులో ఇంకా ఉత్సాహంగా పనిచేయగలుగుతారు.

పూర్వం ఈ ప్రక్రియతో ధార్మికత కూడా జోడించబడి ఉండేది. ప్రయాణాలకు వెళ్ళే జట్లు దారిలో నినాదాలిచ్చేవారు, పాటలు పాడేవారు, గోడలమీద ఆదర్శవాక్యాలు రచించేవారు. ఎక్కడ ఆగవలసి

వస్తుందో అక్కడకు ముందుగానే సూచన పంపేవారు. అప్పుడు స్థానికులు ఒకచోట చేరి యాత్రికులలోని వక్తలు, గాయకులైన ధర్మసేవకుల ద్వారా ప్రవచనాలు విని తమ జీవన శైలిలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేవారు.

తీర్థయాత్రలు వాహనాలు ద్వారా జరిగేవి కావు. కాలి నడకన జరిగేవి. ఇపుడు కూడా బ్రజ్-84 కోసులు, ప్రయాగ అయిదు కోసుల పరిక్రమణ, నర్మదా పరిక్రమణ మొదలైన వాటికి కాలి నడకనే వెళ్తూ ఉంటారు. కాబట్టి యాత్రల అనుభవాలను సంపాదించడం, పరస్పర పరిచయాలు, ఆరోగ్య సంవర్ధనాలు త్రివిధ ప్రయోజనాలు లభిస్తాయి. ఇప్పుడు కాలినడక, భుజాలమీద ఆవశ్యక సామాగ్రి మోయడం లాంటి ఆచారం లేకపోయినా సైకిళ్ళను ఉపయోగించవచ్చు. అవి కూడా కాళ్ళ శక్తితోనే నడుస్తాయి. సమయం ఆదా అవుతుంది. జన సంపర్కం కూడా సాధ్యమవుతుంది.

ప్రస్తుతం ప్రజలు రైళ్ళు- మోటారు వాహనాలలో పరుగులు తీస్తున్నారు. ఏదో ఒక దేవత ప్రతిమను దర్శించుకొని నదులలో ఒక మునుగు మునిగి తిరిగి వస్తున్నారు. పెద్ద పెద్ద నగరాలలో నిర్మించబడిన్న పెద్ద దేవాలయాలు బాగా ఆకర్షిస్తాయి. కాని నిజమైన భారతీయం గ్రామాలలోనే ఉంటుంది. అక్కడి సమస్యలే దేశ సమస్యలు. అక్కడి ప్రగతే దేశ ప్రగతి శీలతకు ఆధారం. ఇందువలననే తీర్థయాత్రలు కాలినడకన జరిగేవి. తక్కువ సమయం లభించినప్పుడు యాత్రీకులు తమ చుట్టుపక్కల గ్రామాలకు యాత్రలు చేసేవారు. ఆ మార్గంలో వచ్చే చిన్న-పెద్ద దేవాలయాలు, నదులు, సరోవరాలు, పురాత వృక్షాలు, ఉద్యానవనాలు దర్శించి తమ ధర్మ జిజ్ఞాసను పూర్తి



చేసుకొనేవారు.

ఎక్కువ సమయం ఉన్నవారు, ఎక్కువ యాత్రీకులు రాని తీర్థాలలో జరిగే ధర్మ సమ్మేళనాలలో ప్రణాళికా బద్ధ శిక్షణను, దానితో ముడిపడియున్న సాధనలను కూడా పూర్తిచేసేవారు. చిన్న పెద్ద దేవాలయలు దాదాపు ప్రతి గ్రామంలో ఉంటాయి. వాటిలో తీర్థయాత్రల బృందాలు విచ్చేసి నివసించడానికి కావలసిన చోటు సురక్షితంగా ఉండేది. స్థానికులు అక్కడికి వచ్చి తమ జిజ్ఞాసకు సమాధానాలు పొందగలిగేవారు.

దేవాలయాలకు దానాలను, దక్షిణలను, అన్నాన్ని శ్రద్ధాళువులైన ప్రజలు అందజేసేవారు. వాటితో స్థానిక కార్యకర్తలు, పూజారులు, తమ జీవితాన్ని తృప్తిగా పోషించుకునేవారు. తీర్థ యాత్రికులకు కూడా భోజనానికి, తినడానికి కావలసిన ముడి సరుకులు అందుబాటులో ఉండేవి. వీటి వలన అన్ని ప్రాంతాలకు తీర్థ యాత్రికుల ద్వారా ప్రేరణలు లభిస్తూ ఉండేవి.

పెద్ద పెద్ద దేవాలయాలు దాదాపు నగరాలలోనే ఉంటాయి. అక్కడ రైళ్ళు, మోటారు వాహనాలు రణగొణ ధ్వనులు, కిక్కిరిసియుండే జనాభా, తోపుడులో దెబ్బలు తింటూ ఉంటే మత ప్రయోజనం ఎలా లభించగలదు. ఇది ఊహకు అందని విషయం. ధర్మ ప్రచారం జోడించబడని వారి ద్వారా మత ప్రచార లాభం ఎలా ఒనగూరుతుంది? క్రమబద్ధ సాధనాలు, శిక్షణ, సత్సంగాలు వ్యవస్థలేని దేవాలయ ప్రాంతాలలో ఎవరికైనా ఏదయినా ప్రయోజనం చేకూరుతుందా?

గంగాజల కుండను భుజాలపై పెట్టుకొని తమ దగ్గరి

శివాలయాలలో పోయడం, రోడ్లపై నడిచివెళ్తూ మార్గంలో ప్రేరణా గీతాలు, భజనలు పాడుతూ వెళ్ళే ఆనవాయితీ ఇప్పటికీ చాలా చోట్ల ఉన్నది. ఈ ఆధారంతో పురాతన పరంపర వెనుక దాగియున్న ఉద్దేశ్యాలు గుర్తుకు వచ్చే తీరుతాయి. ఈ క్రమం ప్రతిమలను చూస్తూ, జలాశయాలలో మునిగి వెళ్ళడం, పాత్రత– కుపాత్రతల విచక్షణ లేకుండా జేబులు కత్తిరించుకుంటూ వెళ్ళడం– వీటికంటే ఎక్కువ ఉద్దేశ్యాలే దాగి ఉన్నాయి.

శాంతికుంజ్‌ను తీర్ధ కేంద్రంగా భావించి విభిన్న శాఖా కేంద్రాలనుండి సైకిల్ బృందాలు తిరగుతూ ఉంటాయి. దారిలోని గోడలపై ఆదర్శవాక్యాలు వ్రాస్తారు. కలిసిమెలసి పాటలు పాడతారు. మైకులను ఉపయోగిస్తారు. విశ్రామ ప్రాంతాలలో సత్సంగాలు చేస్తూ వస్తూ పోతూ ఉంటారు. దూర యాత్రలు చేయలేనివారు తమ సమీప ప్రాంతాలలోనే ఒక సాప్తాహిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుంటుంది. ఆ పరిధిలోనే నవయుగానికి అనుగుణంగా నవజీవనాన్ని సంచరింపజేస్తారు.

ఇటుకులు, సిమెంటు, సున్నం లాంటి జడపదార్థాలతో నిర్మింపబడి వాటి స్థానంలో స్థిరంగా ఉండేవి అచల తీర్ధాలు. దర్శించాలంటే ప్రజలు వాటి వద్దకే వెళ్ళాలి. వాటి మహిమ, గౌరవం, వాటికుంది. అయితే అవి ఇల్లిల్లూ తిరుగుతూ ప్రాణ–చైతన్యాన్ని వ్యాపింపజేయడానికి వాడలు, వీధులు తిరిగే సజీవులైన వారికంటే అవి గొప్పవేమీ కావు. ఒకానొకప్పుడు సాధువులు, బ్రాహ్మణులు, వానప్రస్థులు, పరివ్రాజకులు ఈ ఉద్దేశ్యంతోనే దేశాటన చేస్తూ ఉండేవారు. జన



జీవనంలో ఆదర్శాల ప్రతిష్ఠాపనా శంఖాన్ని పూరించేవారు. ఇప్పుడు వారి పరంపర అడుగంటిపోయింది. ఈనాడు జడత్వము అహంకారముగా మారి, సోమరితనం, నిర్లక్ష రూపాలలో ఇంట్లోనే కూర్చుని కావలసినంత గౌరవాన్ని, సౌకర్యాలను, సాధనాలను పొందటానికి తగిన వాతావరణం తయారుచేసుకుంది. అచల దేవాలయాల కంటే ఏ చలదేవాలయాల పుణ్య ప్రతాపం అనేకరెట్లు ఎక్కువని గుర్తింపబడినవో, కలియుగ ప్రభావం వలన వాటి అస్తిత్వమే అంతరించి పోయింది.

దీనిని మరల జాగృతం చేయవలసిన అవసరం ఉంది. లేకపోతే దూర ప్రాంతాలకు వెళ్ళి స్థోమత లేనివారు తీర్థాల ధర్మ – ధారణ నుండి వంచితులుగానే ఉండిపోతారు.

పై లేఖలలో గాయకులు, వక్తల స్థాయికి చెందిన పరివ్రాజకుల కొరతను చూస్తూనే కాల అవసరాన్ని పూర్తి చేయడానికి శాంతికుంజ్ కొన్ని కొత్త ఉపకరణాలను ప్రస్తుతం తయారచేసిందని అవి పై అవసరాలను తీర్చుతాయని చెప్పడం జరిగింది. వీటి ఆధారంగా విద్యావంతులు, నిరక్షరాస్యులు ఎవరైనా తమని తాము చలన తీర్థాలుగా తీర్చిదిద్దుకోవచ్చు. రద్దీగా ఉండే మార్కెట్లు , సందు గొందులలో, పార్కులలో, రోడ్లమీద కాంతులువిరజిమ్మే కార్యాన్ని నిరంతరం చేపట్టవచ్చు. సాధువులు, బ్రాహ్మణుల కొరత ఏర్పడటం వల్ల నైష్ఠిక సాధకుల ద్వారా, శాంతికుంజ్ నుండి అందజేయబడుతున్న విధి విధానముల ద్వారా సార్థకమైన చల తీర్థములు యాత్రల యొక్క ఆవశ్యకతను పూర్తి చేయగలవు.

## 8. రాబోయే పది సంవత్సరాల మహత్మ్యం

ప్రాచీన కాలంలో సత్య యుగ వాతావరణం అంత సునాయాసంగా ఏర్పడేది కాదు. అందుకోసం ఋషికల్పమునకు చెందిన మహామానవులు విద్యావిస్తరణ బాధ్యతను పూర్తితత్పరతతో నిర్వహించేవారు. ఆశ్రమాలు, తీర్థాలు, గురుకులాలు, దేవాలయాలు లాంటి స్థానాలు మరియు కథా–సత్సంగాలు, తీర్థయాత్రలు, ఇంటింటి ప్రచారం లాంటి పద్ధతుల ద్వారా ప్రజలలో శ్రేష్ఠమైన మానవీయ విలువలను స్థాపించేవారు. ఆధ్యాత్మిక విద్య అవిరళ ప్రవాహం ప్రతిచోటా ప్రవహిస్తూ ఉండేది. ఈ కారణంగా ప్రతి వ్యక్తి ఆదర్శాలను ఆచరించడం, ఆ దిశగా ఏదో చేయాలనే తపనతో ఆనందంగా ఉంటారు.

అంతరాళాల్లో సద్భావనలు వెల్లువెత్తుతుంటే ప్రాణ చేతనలో ఉల్లాసంతో కూడిన ఆశలు ఉదయిస్తాయి. ఆకర్షణతో ప్రకృతి అనుగ్రహం నిరంతరాయంగా వర్షిస్తుంది, వాతావరణంలో సుఖ శాంతుల తత్వాలు ఉప్పొంగుతాయి. ఇందులో సందేహానికి తావులేదు. ఈ పరిస్థితులను సత్యయుగం అంటారు. దానిని ఉత్కృష్ట మానసిక స్థితియే సృష్టిస్తూ ఉండేది.

రాబోయే రోజులలో సత్యయుగ సరంజామా పూర్తిగా సిద్ధమవుతున్నది. దానిలో కూడా పూర్వపు సౌమ్య సంపదలే సముచిత స్థానాన్ని పొందుతాయి. అనగా జన మానసం అలాగే తయారుకావడం స్వాభావికం. అందుకోసం పురోహిత వర్గంలో లెక్కింపబడే, జన మానసాన్ని సంస్కరించడంలో లగ్నమయ్యే దేవ మానవుల ఒక



శక్తివంతమైన పెద్ద వర్గం భగవంతుని నియమాలను శిరోధార్యం చేస్తూ ముందుకు రావాలి. అలాంటి తేజోవంతులలో సముద్ర మంథన స్థాయిలో హృదయ మంథనం జరుగుతోంది. ఆలోచనలలో పరివర్తన, దైవీ ఆహ్వానాన్ని విని, అర్థం చేసుకొని, ఆచరించే ప్రవాహం ప్రవహిస్తున్నది. ఈ రోజులలో అన్ని రంగాలలో వేగంగా ఆవిర్భవిస్తున్న చక్రవాతాలు సుడిగుండాలను చూసి సమయ ప్రాబల్యాన్ని ఎవరైనా ఊహించవచ్చు. మహాకాలుడు మేల్కొన్నప్పుడు ఆశ్చర్యచకితులను చేసే మార్పులు జరుగుతాయి. ప్రస్తుతం అలాంటిదే ఏదో జరుగుతున్నది, జరగబోతున్నది.

కాల చక్ర అంతర్గతంగా పునరుజ్జీవనం కూడా జరుగుతూ ఉంటుంది. అయితే పునర్జాగృతి దృశ్యం ప్రతీ రోజూచూస్తూనే ఉంటాము. రాత్రి రావడంతోనే అందరూ నిద్రపోతారు. ఉదయాన్నే అందరూ క్రొత్త స్ఫూర్తితో, ఉత్సాహంతో లేచి కూర్చుంటారు. శిశిర ఋతువులో చెట్లు మోడువారిపోతాయి. వసంతం వస్తూనే కొత్త మొగ్గలు తొడిగి పుష్పాలతో వికసించడం చూడవచ్చు. కలియుగం గత శతాబ్దాలలో తన వినాశ లీలలను చూపిస్తూ వచ్చింది. అది అంతమయ్యే తీరాలి. అవుతున్నది కూడా. సత్యయుగ పునరాగమనం కోసం అందరూ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

యుగసంధికాలము యొక్క పన్నెండు సంవత్సరాలలో ఇటువంటి పరిస్థితులు, వాతావరణం నిర్మించబడుతున్నాయి. అది తన గూటిని శాంతికుంజ్‌లో తయారుచేసుకుంది. దాని కార్యరంగం వేగంగా ఎగిరే గరుడ పక్షిలాగా దశదిశలలో వ్యాపించాలని నిర్ధారించబడింది.

ఈ గూటిలో ఒకదానిని మించి ఒకటి గుడ్లు, పిల్లలు పుట్టి వికసించి, ఆకాశంలో పంక్తిబద్ధంగా ఎగురుతూ ఒక మనోహర దృశ్యాన్ని ఉత్పన్నం చేయబోతోంది.

1990 వసంత పర్వం నుండి 2000 వరకు పది సంవత్సరాలలో యుగ చేతనను మోయగలిగే సామర్థ్యం నిర్మించబడి, కార్యరూపం దాల్చబోతున్నది. ఒక లక్షమందిని వెతికి పరిపక్వం చేయడం ప్రారంభిక లక్ష్యం. ఇందులో స్థాన కొరత ప్రధాన అడ్డంకిగా ఉండేది. రాక్షస శక్తులు సత్ప్రయోజనాలకు ఆటంకాలు సృష్టించడంలో ఏ మాత్రం వెనుకంజ వేయవు. ప్రస్తుతం కూడా వాటి ప్రకోపం కనబడుతూ ఉంది. అయినా చలనం ఆగలేదు. అలాంటి ఉపాయం ఆలోచించడం జరిగింది. ప్రాచీన కాలంలో ఋషుల పాఠశాలలు చెట్ల క్రింద, చెత్తా చెదారంతో కట్టిన కుటీరాలలో నడుస్తూ ఉండేవి. ప్రసుత్తం మూడంతస్తులు తయారుచేసింది. ఎక్కడ పనికివచ్చే భూమి ఉంటే అక్కడ రేకుల షెడ్లు వేయబడ్డాయి. ఒక సంవత్సరంలో ఒక లక్షమంది యుగశిల్పుల శిక్షణ ఏదోవిధంగా జరిగే ఏర్పాట్లు జరిగాయి.

స్థలం చిన్నది, లక్ష్యం పెద్దది అయిన కారణంగా శిక్షణా శిబిరాలను అయిదురోజులకు కుదించడం జరిగింది. చదవడానికి, చదివించడానికి దీర్ఘసమయం అవసరం. కాని ప్రాణ ప్రత్యావర్తన కొద్ది సమయంలో కూడా జరగవచ్చు. దేవర్షి నారదుడు ఎక్కడా రెండున్నర గంటల కంటే ఉండడు. ఆ కొద్ది సమయంలోనే ఎవరిమీద చేయి పెడితే వారిని చైతన్యవంతులను చేసేవాడు. విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు కొద్ది సమయంలోనే బల-అతిబల విద్యలను నేర్పాడు.



ఈ దృష్ట్యానే అభినవ అయిదో రోజుల శిబిరాలు పరంపర కూడా పని సాధ్యం కాగలిగే పరిణామాలను ఉత్పన్నం చేస్తున్నది.

ఒక సంవత్సరంలో ఒక లక్ష అనగా పది సంవత్సరాలలో పదిలక్షల మందికి శిక్షణా ప్రణాళిక. దానితోపాటు శిక్షణను పొందినవారందరికీ సమయదాన క్రమాన్ని నిర్ధారిత గతితో నడుపుతూ, మరో పదిమంది తన లాంటి లోక సేవకులను వారి వారి ప్రాంతాలలో ఉత్పన్నం చేసే బాధ్యత అప్పగించబడింది. ఈ విధంగా పదిసంవత్సరాలలో వారు పది లక్షలు కాక ఒక కోటి వరకు చేరతాయి. ఈ నైష్ఠిక వర్గం ఇంజను రూపంలో అసంఖ్యాక పెట్టెలను తనతో లాక్కుంటూ తీసుకెళ్తుంది. ఆ పరివారం ఎంత పెద్దదిగా అవుతుందంటే సత్యయుగ పునరాగమనానికి అదే ఆధారమవుతుంది. ఈ పందిరి ఎంత విశాలంగా వేయబడుతుందంటే ఆ గొడుగు క్రింద కావలసినంత మంది నవనిర్మాణ సంచాలకులు ఆశ్రయాన్ని పొందగలుగుతారు.

యుగసాధనా పూర్ణాహుతి 1995 మరియు 2000లో రెండు భాగాలుగా జరుగుతుందని చెప్పడం జరిగింది. అవి ఒక స్థానంలో కాక 24 వందల స్వంత ప్రజ్ఞాపీఠాలు మరియు 24 వేల సొంత భవనాలు లేని ప్రజ్ఞా కేంద్రాలలో సంపన్నం చేయడం జరుగుతుంది. ప్రతి కేంద్రంలో వంద మొదలుకొని వేయి వేదికల దీపయజ్ఞాలు జరుగుతాయి. ఈ విధంగా వీటి సంఖ్య కూడా ఒక లక్ష కంటే ఎక్కువవుతుంది. ఒక లక్ష వేదికల గాయత్రీ యజ్ఞము మరియు ఒక కోటి మంది సాధకులచే జరిగే 24 కోట్ల జపంతో కూడిన ఈ మహాపురశ్చరణ అంతా కలిసి ఎంత విరాట్ రూపాన్ని

సంతరించుకుంటుందంటే, ఇప్పటివరకు జరిగిన ధర్మానుష్ఠానాలలో దీనిని అపూర్వమైనదిగాను, సత్యయుగ పునరాగమన పుణ్యపర్వ ఆగమనానికి విశ్వవ్యాప్త ఉద్ఘోషగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో కలిసేవారి సంఖ్య కోట్లకు చేరుతుందని ఆశిస్తున్నాము. వారి స్వంత పరివర్తన మరియు కార్యరంగంలో ఉత్పన్నమయ్యే మార్పు ఎంత శక్తివంతంగా ఉంటుందంటే ఆ సామూహిక శక్తి ఆధారంగా నవయుగ అవతరణ సర్వధా సార్ధకమవుతుంది. మనందరం ఇరవై ఒకటవ శతాబ్ద గంగావతరణ మత్స్యావతారణ, ప్రత్యక్ష దర్శనాన్ని మన కాలంలోనే దర్శించగలుగుతాము.

ఈ దుర్లభ సమయ మహత్మ్యాన్ని అర్థం చేసుకున్న పరిజనులు ఒక్క క్షణాన్ని కూడా నష్టపరచుకోకుండా అగ్రదూతలుగా వారి పాత్రను పోషించడంలో తత్పరులవుతున్నారు. ఈ నవ నిర్మాణం జరిగేవేళ తమ జోలె అపరిమిత శక్తులను, అసాధారణ సౌభాగ్యం నింపుకునిఉన్నది. పాత్రత గలవారికి ఆ వరాలను ఇవ్వడానికి కాలం ఆతురతపడుతోంది. ఆ అవకాశాన్ని వినియోగించుకుని ప్రయోజనం పొందడానికి ముందుకు వచ్చే సాహస వంతులను అభినందించి–శిక్షణ ఇవ్వడానికి శాంతికుంజ్ పూర్తి తత్పరతతో ఉంది.

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 15

# చదువే (శిక్ష) కాదు- విద్యకూడా

ప్రకాశకులు : హిందీ: **యుగనిర్మాణయోజన,**
**గాయత్రీ తపోభూమి,** మథుర

ప్రకాశకులు మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)

2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)

3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)

4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)

5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)

6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)

7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)

8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)

9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)

10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)

11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)

12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)

13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)

14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్ధసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్ధ్ సాధనా)

15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)

16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)

17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)

18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)

19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)

20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)